| **5**<br>తరగతి |
|---|

# రాజీవ్ విద్యా మిషన్, చిత్తూరు.
## ఫార్మాటివ్ అసెస్‌మెంట్ - 1 - గణితం

పేరు ...........................................................................................

| పరిశీలనాంశాలు → | పిల్లల భాగస్వామ్యం ప్రతి స్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|
| గరిష్ఠ మార్కులు | 10 మా. | 10 మా. | 10 మా. | 20 మా. | 50 మా. | |
| పొందిన మార్కులు | | | | | | |

**I. పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు :** **10 మా.**

- గణిత భావనలను వ్యక్తపరిచే విధానం ప్రతిచర్యలో పాల్గొనే విధం పరిశీలించాలి.
- సమస్యా సాధనలో తగిన కారణాలను ఆలోచించి వివరించగలగడం పరిశీలించాలి.
- ప్రశ్నించడం, అడిగిన ప్రశ్నలకు ప్రతిస్పందించడం, సమాధానాలివ్వడం పరిశీలించాలి.
- నల్లబల్ల పై సమస్యా సాధన చేసి వివరించడం పరిశీలించాలి.
- జట్టు మరియు వ్యక్తిగత కృత్యాల్లో పాల్గొనే విధం.
- ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇచ్చే తీరు.
- చర్చలలో పిల్లలు పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, పాఠం చివర ఉండే అభ్యాసాలకు సమాధానాలు తెలుసుకోవడం గురించి చర్చల్లో పాల్గొనే తీరు.
- మనోగణిత సమస్యలగురించి ప్రతిస్పందించడం, గణిత ప్రాజక్టువనుల్లో పాల్గొనడం మొదలగునవి.

**II. రాత అంశాలు :** **10 మా.**

- పాఠ్యపుస్తకంలోని అభ్యాస కృత్యాలు, అభ్యాసాలలో (ఇవి చేయండి, ప్రయత్నించండి మొదలగునవి) పాఠ్యపుస్తకంలోనే రాయవలసి ఉన్న చోట పిల్లలు తామే సొంతంగా చేయడం.
- పిల్లల ఇంటి పని నోటుపుస్తకాలలో లెక్కలు చేసిన విధం.
- తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహిస్తున్న సమయంలో పిల్లల ప్రతిస్పందనలు, సొంతంగా చేసే అంశాలు. జట్టు పనుల్లో పాల్గొన్న తీరు మొదలగునవి.
- పిల్లల పోర్ట్‌ఫోలియోలు, గోడ పత్రికకై స్వయంగా రూపొందించి ప్రదర్శించే గణితపరమైన అంశాలు.
- పాఠం మధ్యలో, చివర ఇచ్చిన సమస్యలు, అభ్యాసాలకు సొంతంగా సమాధానాలు రాయడం.

**III. ప్రాజెక్టు పనులు :** (క్రింది ప్రశ్నలకు వెనుకపేజీలో జవాబులు వ్రాయండి.) **2 x 5 =10 మా.**

- ప్రణాళిక రూపకల్పన • ఇవ్వబడిన ప్రాజెక్టు పని సంబంధించిన సమాచారాన్ని సేకరించిన విధము / పద్ధతి.
- సేకరించిన సమాచారాన్ని నమోదు చేసిన విధము. • నమోదు చేసిన సమాచారాన్ని విశ్లేషించి వివరించడం, ప్రదర్శించడం.
- నివేదిక రూపొందించడం.

1. 9,5,7,2 అంకెలతో ఏర్పడే నాలుగంకెల సంఖ్యలు వీలైనన్నీ రాయండి. ప్రదర్శించండి.

2. మూడు సంఖ్యల మొత్తం 555 వచ్చునట్లు వీలైనన్నీ విధాలుగా రాయండి.

**IV. లఘు పరీక్ష :** (క్రింది ప్రశ్నలకు వెనుకపేజీలో జవాబులు వ్రాయండి.) **4 x 5 =20 మా.**

అ. 9453లో 9 మరియు 5 యొక్క స్థాన విలువల భేదమెంత ?

ఆ. 3,5,2,1 అంకెలతో ఏర్పడే మిక్కిలి పెద్ద సంఖ్య, మిక్కిలి చిన్న సంఖ్యల మొత్తం ఎంత ?

ఇ. ఒక తోటలో 425 కొబ్బరి చెట్లు, మరొక తోటలో 340 కొబ్బరి చెట్లున్నవి. రెండు తోటలలోని చెట్ల మొత్తం సంఖ్య క్రింది వాటిలో దేనికి దగ్గరగా ఉందో దానిచుట్టూ ◯ చుట్టండి.
100 800 900

ఈ. క్రింది పట్టికను పరిశీలించండి. క్రికెటర్లు చేసిన పరుగులను సంఖ్యారేఖపై చూపండి.

| క్ర.సం. | క్రికెటర్ పేరు | చేసిన పరుగులు |
|---|---|---|
| 1 | అజారుద్దీన్ | 6215 |
| 2 | కపిల్‌దేవ్ | 5248 |
| 3 | సౌరవ్ గంగూలీ | 7212 |
| 4 | లక్ష్మణ్ | 8628 |
| 5. | రవిశాస్త్రి | 6014 |

